# చీకట్లో షికార్

చీకట్లో షికార్ బైల్దేరారేగాని, వాెకి యెంత టైం అయిందీ తెలీదు.

విజయానంద కార్ తీసుకొచ్చి యెక్కమన్నాడు. ఆమె యేమీ జవాబుచెప్పకండా కంగారుపడుతూబయల్దేరింది. మూడురోజుల క్రితం హేమలతతో తగాయిదా పెట్టుకుని యెక్కడికో చెప్పకండా కనిపించకండా వెళ్ళిపోయి హటాత్తుగా యీ కారు చీకట్లో కార్ తీసుకొచ్చి యెక్కమన్నాడు. హేమకి కొంచం భయమేసింది. విజయ వెళ్ళిపోయేవుదయం చేసినఅల్లరిగురించి ఆమె మెదడులో యెన్నో ఆలోచన్లు రేగాయి కాని, విజయవొచ్చి పిలిస్తే తానేలా తిరస్కరిస్తుంది?

పిలి ఆకాశంనిండా చుక్కలు అద్దేసి వున్నాయి. కొంచం గాలివీస్తోంది. కార్ మంచి యిసురుగా వెళ్తూన్నమూలాన వుక్కయేమీ కనిపించడంలేదు, వారు కారు యెక్కింది మొదలు వొక్కమాటైనా మాట్లాడుకోలేదు. హేమ యెక్కడికని అడగాలనుకుంది. కాని, అతను మౌనవ్రతం పూనినపుడు తానెందుకు అతని వ్రతానికి భంగంకలిగించాలి? కారు చాలా దూరం నడిచినట్టు మీటర్నిబట్టి తెలుస్తోంది. హేమకి కొంచం కంగారు కలిగింది, యెక్కడికి? అని అడగాలనుకుంది, కాని, అతను పలకరించంది తానే యెందుకు ముందుగా ప్రశ్నించాలి? కార్ మూడురోడ్లు కల్పిన తూము దగ్గర ఆగింది. విజయానంద కార్ దిగాడు. హేమకూడా దిగింది. అతను సిగరెట్ అంటించుకుని తూంమీద కూచున్నాడు. ఆమెకూడా అతని సరసనే కూచుంది.

"నిన్ని చీకట్లో షికార్ యెందుకు తీసుకొచ్చానో తెల్సునా?"

ఆమెకేంతెల్సు! ఆమె తెల్లబోయి అతనివేపు భయంతో, ఆత్రంతో చూస్తోంది, అతను యింకా యేంచెప్తాడని?

"హేమా! నేనొక నిశ్చయానికి వొచ్చి నిన్ని చీకట్లో షికార్కి పిల్చాను. మూడు రాత్రుళ్ళూ, మూడుపగళ్ళుకూడా జాగ్రత్తగా మనిద్దరజీవితాల్ని దృష్టిలోవుంచుకుని, ఆలోచించి, మా అన్నతో మాట్లాడేముందు నిన్నే కల్సుకుని మాట్లాడి తర్వాత నారాయణతో మాట్లాడాలని"

"మొన్న మీరెంతో కోపంగా మాట్లాడేసి చరచరా వెళ్ళిపోయి యిలా చీకట్లో వొచ్చి యేదో ఆలోచించుకొచ్చేనంటే నేనేంవూహిం

శ్రీ రామారావు

చుకోవాలో తెలీడంలేదు." "నీకేలా తెలుస్తుంది హేమా నా నిశ్చయాన్ని నేనింకా చెప్పందే" "సరే చెప్పు" "నీవిలా వృధాగా కాలయాపనచేయడంలో నీ వుద్దేశమేమిటో ముందుచెప్పు నారాయణమీద కొంతకాలం వుంచావుసరే. అతన్నడిగితే మీ యిద్దరికీ యిష్టమైతే మధ్య నాఅభ్యంతరం యేముంది అన్నాడు. సరే అతని అడ్డు తొలగిపోయిందంటే నా పరిస్థితులంటూ యేదో కాలయాపన చేస్తున్నావు. నాకిదేమీ బోధపడ్డంలేదు. పోనీ నామీద అనురాగమూ, అభిమానమూ, ప్రేమా, లేవా అంటే ఆ విషయంలో నాకేమీ అనుమానమేలేదు. ఆలాంటప్పుడు యేదో నీమనసులో నాకు తెలీంది, చెప్పరాంది, నీవు మొగమాటం పడుతూన్నది వుండిపోయిందనుకోవాలి. యేమంటావ్!"

"నామీదఅనవసరంగా నిందవేస్తున్నావు అంతే.నాస్థితీ.పరిస్థితులూ నీవుతెఋసుకుంటే యింతతొందరపడవు"

"నేనెంత ప్రాధేయపడి అడుగుతూన్నా నాతో నీవేమైనా చెప్పినా నేనాలోచించడం! నామీద దయా అభిమానంవుంటే నన్ను యిక అట్టే వేగించకపెళ్ళికి అంగీకరించు"

"నీవెంతో ఆలోచించానన్న కూడా యింతేనా అందులో తొందరవుండనే వుందన్నమాట."

ఆమె ఫకాల్ననవ్వింది.

"హేమా! పొరపాటు పడుతూన్నావు. నేనల్లరై పోయాక, ఆరోగ్యం చెడిపోయేక నన్ను అభిమానించి, పెళ్ళిచేసుకోవడానికి అంగీకరిస్తావా?"

"యింతలోనే నీవు పాడై పోవాల్సిన పరిస్థితులే మేర్పడ్డాయి? ఆ మాత్రం లేకపోతే యిక నీ వెందుకు పనికొస్తావు. యేదో దేశసేవచేస్తానీన్ని, సాంఘికాభ్యుదయానికి సాహాయపడ్తానవీ చెప్తావే....కాకపోయినా నీతో అంత తొందరపాటు మనిషితో,........యే స్త్రీ కాపరం చెయ్యగల్దు?"

"మరో స్త్రీ నాతో యావజ్జీవితం కాపురం చెయ్యలేదనే సంగతి నాకు తెలిసివుండే కాదూ, నిన్ను కోరుతుంటూన్నది."

"విజయా, నాగురించీ నాజీవితాన్ని గురించీ నీవింకాబాగా తెల్సుకోవాలి. లేకపోతే తరువాత అనవసరమైన గల్లంతు జరుగుతుంది. కేవలం తాత్కాలికోద్రేకానికే స్థానమిచ్చి మన జీవితాల్ని అధోగతి పాలుచేయకు, అదే నా సంసయం."

"నీ మాటలు నాకర్ధం గావడంలేదు. యెదో నీ లేత గుండెబవుండి యింత

అల్లరిచేస్తోంది. దాన్ని విప్పిచెప్పు. నాలోపం లేకండా, నీ కష్టాల్లో, నష్టాల్లో నాశక్తినంతనీ నీ అధీనంచేసి పాల్గొంటాను, సాహాయపడ్తాను." "యింతకాలం నీకు చెప్పకండా దాచినందుకు....యేడుపొస్తోంది. విజయా! నాజీవితపు పుటల్నీ నీ ముందరవుంచి, వొక్కొక్కటీ తిరగవేస్తుంటే నీవెంత అసహ్యించుకుంటావో, దూరంగా తోసేస్తావో, విదలించేస్తావో అని యింతవరకూ తేల్పలేదు నామీద విలువపోతుందేమోని, విజయా! క్షమిస్తానంటే నా జీవిత రహస్యాన్ని విప్పి నీ ముందరపెడ్తాను. ముందా వాగ్దానం మాత్రం యివ్వాలి." "నీకు వాగ్దానం యెందుకు? నీ సమభాగస్వామినిగదా, నీ మాటల్నే యాజ్ఞగా భావిస్తాను."

ఆమె లతలా అతన్ని చుటుకుపోయి వెక్కివెక్కి యేడుస్తోంది. అతను లాలించాడు. "చెప్పు....హేమా....చెప్పు లోపల దాచుకోవడంవల్ల హాయియేమీవుండదు. అలావుంచేకంటే విప్పిచెప్పేస్తేనే తేలిగ్గావుంటుంది. దాయడం యెప్పటికైనా ప్రమాదమే!"

"నాకు తెల్సు, అందుకే యిలా కుమిలి కుమిలి యేడ్వటం. విజయా! నన్నిక గౌరవించవేమో అని నా భయం."

"నా మనసు యేమిటో తెల్సుకోవాలని యెంతో సానుభూతిచూపుతోంది." "చెప్పేస్తాను పెళ్ళికిముందే మనలోవున్న తేడాలు సరిచూచుకోవడమెయిరువురికీకూడా చాలామంచిది" కాలవలో నీళ్లు రాళ్ళకి తగిలి చప్పుడు చేస్తున్నాయి. విజయానంద సిగరెట్ నీళ్ళలోపారేసి ఆమెవేపు చూస్తున్నాడు.

"నేను....నారాయణ చెల్లెల్నికాను"

"యేమిటీ....!! "నారాయణ నాఅభిమాన సోదరుడు" వొకప్పుడు. గంగాధరం అనే ధనవంతుని ప్రేమకి పాత్రురాలినై కొంత కాలం అతనితో సుఖించి, కాలంగడిపి, తిరస్కరింపబడి, గంగాధరం స్నేహితుడు నారాయణరావు అభిమాన సోదరినైనాను..."

"అబ్బా! హేమా" యీ సంగతి నాకు యిదివరలోనే యెందుకు చెప్పలేదూ? "చెప్తే యింతవరకూ మన స్నేహం వొచ్చేదా?"

"అయితే నీవు మిత్రద్రోహం చేశావన్న మాట....అంతేనా?....వెర్రిపిల్లా యిప్పుడు కూడా మన స్నేహానికి యేమీ అడ్డూ అపూ రాదు. యింత కాలంనుంచి నాతో పరిచయం వుండీ ఆ మాత్రం గ్రహించలేక పోయావా? యింకా నేనీ సచ్చు సంఘపుకట్టుబాట్లుకి బానిసనైవుంటానా? స్వార్థపర్లు నిర్మించిన యీ కట్టుబాట్లను పూర్తిగా కత్తి పుచ్చుకుని చెండేయాలి...."

"లేదు విజయా! యింకా నా జీవితం చీకటి కూపంలోనేవుంది." "చెప్పు, యేమీ దాయద్దు, నా ప్రేమలో, స్నేహంలో యెటువంటి మార్పు రాదు, రానీను. మన పవిత్ర ప్రేమజ్యోతి ముందరివన్నీ కాగడాలు కావూ? చెప్పు?" "నీకు తెలిసేవుంటది, యోగానందరావు గారనే ప్రసిద్ధ మత ప్రచారకులు, మా అమ్మని రహస్యంగా దగ్గరికి తీశారుట! ఆయన పోషణలోవుండగానే నేను పుట్టాను. తరువాత మా అమ్మ చనిపోవడం, యోగానందంగారు, తమ ప్రతిష్టకి లోపంరాకండా అనాధనని నన్ను శరణాలయంలో చేర్పించారు. అక్కడుండగానే గంగాధరంతో పరిచయం."

విజయానందయం తూంమీంచిలేచాడు.

చొక్కాజేబుల్లో చేతులుంచుకుని అటూ యిటూ పచారుచేశాడు "హేమా! నీ జీవితంలో అప్పుడే యెన్ని విచిత్రమైనఘట్టాలు గడిచేయి. యివన్నీ దాచుకుని యెందుకు అనవసరంగా నన్నిలా యేడిపించావు?" "అందుకే విజయా! నాజీవితాన్ని నీముందర పెట్టడానికి సంసయించి భయపడి, యింతవరకూ దాచుకుని, తప్పించుకునివొచ్చాను. కాని,క్రియకినీవువిప్పి చెప్పకతప్పదన్నావు." "యీచీకట్నే అంతనీ వొక్కనాడు, పున్నమినాటివెన్నెలచేసేయను. నీహృదయం నాకు పూర్తిగా వశమైంది. నీయౌవ్వన రూపం నన్ను పూర్తిగా ఆకర్షించింది. యిక నీ సంశయాలకీ సందేహాలకీ యిక యేమీ స్థానంవుండదు. నేను హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను. కానీదొంగసంస్కర్తలా ముందుకిముందే పత్రికల్లో యెక్కించుకుని పేరుప్రతిష్టలు సంపాదించుకోవాలనే వాణ్ణి కాదు. మొన్నచూడు. సీతారామస్వామి కట్నాలు తీసుకోకూడదనిచెప్తూనేతనకొడుకు పెళ్ళికిముందుగానేభూమి రాయించుకున్నాడు. యీలాంటి సంస్కర్తలుండబట్టే నాయుడు గారివంటి సాంఘిక కృషికుల ప్రయత్నాలు తొరలో బాగా చలామణీకాకపోవడానికి కారణం." ఆమె దగ్గరగా వెళ్ళి నిలబడ్డాడు.

ఆమె చేతులందించింది. యిందాకటి నిశ్శబ్దపు ప్రకృతంతా తారుమారై కారు మెల్లిగా కదుల్తుంది.

